



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 20 జూలై 2025 పేజీలు : 04


# రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం మంత్రి సవితమ్మ

- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ ఎమ్మెల్యే, మాజీమంత్రి

నల్లమాడ జూలై 19 ప్రభాతవార్త,
కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తామని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం నల్లమాడలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి సవితమ్మ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నల్లమాడ సమీపంలోని రాగానిపల్లి రహదారి సమీపంలో నిర్మించిన వ్యవసాయ గోడౌన్ వద్ద రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ ,ట్రీ సేస్ ప్రతినిధులు అనురాగ్ మనోహర్ సహకారంతో రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి సవిత ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలు తయారుచేసిన హ్యాండ్స్ క్రాఫ్ట్ వస్తువులను మంత్రి సవితమ్మతో పాటు ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పరిశీలించారు. రెడ్స్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగానికి సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా నడిపిస్తున్న రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. రాష్ట్రంలో వెనుకబడిన

మిగతా 2లో...

# ఐదు లక్షలు కొట్టు..

## ఐఎంఎల్ డిపోలో హమాలీ ఉద్యోగం పట్టు...



- సత్య సాయి జిల్లాలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు ఓపెన్ ఆఫర్
- అన్నీ తెలిసి ఏమీ చేయలేని స్థితిలో ఉమ్మడి జిల్లా అధికారి

అనంతపురం వైద్యం జులై 19 ప్రభాతవార్త

ఐదు లక్షలు, ఐదు లక్షలు ఒక్క పోస్ట్ 5 లక్షలు అంటూ సత్య సాయి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన ఐఎంఎల్ డిపోలో హమాలీగా పనిచేయడానికి సత్యసాయి జిల్లాలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు ఓపెన్ ఆఫర్ ప్రకటించారని తెలిసింది. పాలసముద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐఎంఎల్ డిపో లో పని చేయడానికి 60 మంది హమాలీలు కావాలి అని పత్రికా ప్రకటనలు ఇచ్చి హమాలీగా దరఖాస్తు చేసుకోవడానికి కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఇచ్చారు. మరి ఇంత డబ్బు హమాలీ పనికి ఇస్తారా అని అనుమానం రావడం సహజం. అయితే అక్కడ పరిస్థితులు వేరు ఐఎంఎల్ డిపోలో రోజు కూలి 2000 నుండి 5000 మధ్యలో ఉంటుందని వారానికి ఆరు రోజుల లెక్కన నెలకు 24 రోజుల పనికి రూ.50 వేల పైగా సంపాదన ఉంటుంది ని సదరు అధికారులు ఐదు లక్షలు ఇచ్చే వారికి హామీ ఇస్తూ వారిని పనిలో నియమించుకుంటున్నారని సమాచారం. సుమారు మూడు కోట్ల రూపాయలు హమాలీ నియామక ప్రక్రియలో చేతులు మారాయని తెలిసింది. చిత్తూరు ఒంగోలు ప్రాంతాలకు చెందిన అనేకమంది యువకులు, విద్యావంతుల లను ఈ పని కోసం నియమించుకున్నట్టు సమాచారం. వీరిని నియమించుకోవడానికి ఏజెంట్లను సైతం ఆ ప్రాంతాలలో నియమించి రిక్రూట్మెంట్ ప్రక్రియ మొత్తం నడిపారని విస్వసనీయ వర్గాలు తెలిపాయి . రాష్ట్రానికి చెందిన ఓ మంత్రి, కర్ణాటక ప్రాంతానికి చేరువుగా ఉన్న ఓ నియోజకవర్గ ఎమ్మెల్యే హస్తం ఇందులో ఉందని బహిరంగ విమర్శ వినిపిస్తోంది. నా వెనుక మంత్రి ఒక బలహీన వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఉన్నారని మీకు ఉద్యోగానికి ఎలాంటి ఢోకా ఉండదని నిరుద్యోగులకు సదరు అధికారి చెప్పడం గమనార్హం. సత్య సాయి జిల్లాలో ఉన్న అన్ని మద్యం దుకాణాలలో ప్రతి మద్యం బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నప్పటికీ, ప్రతి ఊర్లో బెల్ట్ షాపుల నిర్వహణ ,అనధికార పర్మిట్ రూంలో ఏర్పాటు చేసినప్పటికీ సత్య సాయి జిల్లా అధికారులకి మాత్రం అవేమీ తన దృష్టికి రానట్టు ప్రవర్తిస్తుండడం విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశం లభిస్తుందని సదుద్దేశంతో సత్యసాయి జిల్లాలోని పాలసముద్రం వద్ద కొత్త ఐఎంఎల్ డిపో ఏర్పాటు చేశారు. అయితే సత్య సాయి జిల్లా అధికారులు మాత్రం నూతన డిపోను తన పాలిట కల్పవృక్షంగా మార్చుకొని బహిరంగ వసూళ్లకు దిగుతున్నారని పలు ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

ఈ విషయం పై ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.నాకు ఏమి కనబడవు.. వినబడవు...అనంతపురం ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పరిస్థితి తనకు ఏమీ కనపడవు వినపడవు అనే లాగా ఉందని ఆ శాఖలోని సిబ్బంది అంటున్నారు. సత్యసాయి జిల్లాలో ఉన్న ఐఎంఎల్ డిపోలో జరుగుతున్న తంతు మొత్తం తనకు తెలిసినప్పటికీ ఏమీ తెలియనట్టుగా ప్రవర్తిస్తున్నారు. ధర్మవరం ఎక్సైజ్ శాఖ అధికారి బహిరంగా షాపుల వద్ద నుండి డబ్బు వసూలు చేస్తున్నారని పలు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఆమెపై చర్యలు తీసుకోవడానికి వెనకంజు వేస్తున్నారని సమాచారం. ఇప్పుడు ఐఎంఎల్ డిపోలో ఉద్యోగ నియామకాల కోసం వసూలు చేసే మొత్తంలో తన వాటా ఎంతో లెక్కలేసుకోవడం తప్ప అక్కడ జరిగే తంతు మొత్తం తనకు అనవసరం లేదు అన్నట్టుగా ఆయన ఉన్నారనేది విమర్శ బలంగా వినిపిస్తోంది.

### స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

ఈ.ఎస్.వెంకటేష్, సత్యసాయి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి



పాలసముద్రం వద్ద ఏర్పాటుచేసిన ఐఎంఎల్ డిపోలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి తద్వారా జిల్లాలో వలసలు తగ్గుతాయి. స్థానికంగా ఉపాధి దొరకడంతో యువతకు లబ్ధి చేకూరుతుంది. స్థానికేతరులకు ఉద్యోగాలు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఇచ్చారని విమర్శ వినపడుతోంది .ఈ విషయం పై అధికారులను రాజకీయ నాయకులను బహిరంగంగా అడ్డుకొని నిలదీస్తాము.

# ఏపీలో తారాస్థాయికి కక్షసాధింపు రాజకీయాలు

- ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై అనంత వెంకటరామిరెడ్డి



వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ.జూలై 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు తారాస్థాయికి చేరాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మద్యం అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడంపై ఆయన స్పందించారు. ఉద్యోగులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకుని అక్రమ కేసులో మిథున్‌రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలతో సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుండడంతోనే వైసీపీలోని కీలక నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. 2014-19లో చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలోని మంత్రులు, సన్నిహితులపై దాదాపు 13 అవినీతి కేసులు ఉన్నాయని, ఇందులో మద్యం కుంభకోణం కేసు కూడా కీలకమైందన్నారు. ఈ కేసులను నిర్వీర్యం చేసేందుకు నేడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుంటు న్నారని విమర్శించారు. 2014-19 మధ్య లిక్కర్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని, అలాంటి చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిపై కక్షసాధింపుతో ఎదురు కేసులు పెట్టిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో ఒక్క బెల్ట్ షాపు లేదని, ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం దుకాణాలు నిర్వహించింద న్నారు. కానీ నేడు ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ప్రజాప్రతినిధులు మద్యం మాఫియా చేస్తున్నారని విమర్శించారు. ఎంపీ మిథున్‌రెడ్డి వైఎస్ జగన్‌కు సన్నిహితంగా ఉంటారని, అందుకే ఆయన్ను అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబు చర్యలకు తప్పకుండా భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సిట్ కట్టుకథలతో అల్లుతున్న మద్యం అక్రమ కేసు న్యాయస్థానాల్లో నిలబడదని తెలిపారు.

# పేదల కడుపు నింపే కేంద్రాలు అన్నా క్యాంటీన్లు

కళ్యాణదుర్గంలో మరో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి

మండలాలకు విస్తరించాలన్న ఆలోచన : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని



సామాన్యులతో కలిసి అన్నా క్యాంటీన్లో అల్పాహారం భుజిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, జూలై 19 ప్రభాతవార్త:

పేదవాడి ఆకలిని తీర్చాలని టిడిపి వ్యవస్థాపక అధినేత ఎన్టి రామారావు కిలో రెండు రూపాయల బియ్యం పథకం ప్రవేశ పెడితే, చంద్రబాబు నాయుడు మరో అడుగు ముందుకేసి పేదవాడి ఆకలి తీర్చే కేంద్రాలుగా అన్న క్యాంటీన్లను వ్యవస్థీకరించి కేవలం ఐదు రూపాయలకే ఆహారాన్ని అందించే పథకం పేద ప్రజలకు ఒక వరమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభించేందుకు ముందు కళ్యాణదుర్గం పట్టణంలోని అన్న క్యాంటీన్ను సందర్శించి స్వయంగా పేద ప్రజలకు వడ్డించారు. అనంతరం తాను సైతం ఐదు రూపాయల టోకెన్ తీసుకొని క్యూలో ఆహారాన్ని తీసుకొని పేద ప్రజలతో కలిసి సహపంక్తి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో ఆహారం ఎలా ఉంటోందని ప్రజలను ప్రశ్నించగా ఇంట్లో లాగానే రుచికరంగా ఉందని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లు పేద ప్రజలకు వరమని, శుభ్రత పాటిస్తూ చేతులకు గ్లౌజులు వేసుకొని వడ్డిస్తున్న అన్నా క్యాంటీన్ కేంద్రాలు రుచికరమైన ఆహారాన్ని అందించడానికి ఆయన హర్షించారు. కళ్యాణ్ దుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్లో మరో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తే చాలామందికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆ దిశగా కృషి



అన్నా క్యాంటీన్లో వడ్డన చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మండల కేంద్రాలకు కూడా అన్న క్యాంటీన్ పథకాన్ని విస్తరించేందుకు తనవంతుగా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం క్యాంటీన్లను రద్దుచేసి మండిపడ్డారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లకు ప్రాధాన్యతలిచ్చి పేదవాడి కడుపు నింపేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, పట్టణ కన్వీనర్ శర్మాస్ వలి, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రంలో పేదల బ్రతుకుల్లో ఆనందం చూడాలని పరితపించి వారికి కడుపునిండా పట్టేడు అన్నం పెట్టాలని నాడు నందమూరి తారక రామారావు గారు పేదలకు 2 రూపాయలకే కిలో బియ్యం అందిస్తే నేడు చంద్రన్న పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు పెట్టి 5 రూపాయలకే కడుపు నిండా భోజనం పెడుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు మూడు పూటల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను మూసేశారని దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభిచారని అన్నారు.. నాణ్యమైన భోజనం, రుచికరమైన టిఫిన్లు పెడుతూ పేదలకు వరంగా అన్నా క్యాంటీన్లు నిలుస్తున్నాయని, కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్లో కూడా మరొక అన్నా క్యాంటేన్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామని, ప్రతి మండలంలోను అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని తెలిపారు.. ఇంతమంది పేద ప్రజలకు వరమైన అన్నా క్యాంటీన్లు ఏర్పాటులో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కళ్యాణదుర్గం ప్రజలందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ఎట్టకేలకు రేపు జాయిన్ కానున్న నూతన డీటీడబ్ల్యూవో...!

- అదే రోజు రిలీవ్ కానున్న ప్రస్తుత డీటీడబ్ల్యూవో
- ఆయన తీరుపై విసుగుచెందిన సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ ఉద్యోగులు

**వార్త ప్రభావం**




అనంతపురం న్యూటౌన్, జూలై 19 ప్రభాతవార్త

ఆయన డివిజనల్ అభివృద్ధి అధికారి (డీఎల్‌డీవో). కానీ ఆయనకు గత ప్రభుత్వం కనీసం సంక్షేమ శాఖలపై అవగాహన లేని అధికారిని గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు అప్పగించింది. తాజాగా సోషల్ వెల్ఫేర్ డీడీ (ఎఫ్‌ఏసీ)గా కూడా బాధ్యతలు కూడా అప్పగించారు. ఆయన్ను ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖకు సరెండర్ చేస్తూ నెల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది.

అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిగా డిప్యూటేషన్‌పై డీఎల్‌డీవో వి.రామాంజినేయులను నియమిస్తూ ఎడాదిన్నర క్రితం అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన డిప్యూటేషన్ గడువు ఈ ఎడాది జనవరికే పూర్తి అయ్యింది. కానీ ఆయన ఎలాంటి రెన్యూవల్ లేకుండా అలాగే కొనసాగుతున్నారు. అంతే కాకుండా జూన్ 3న సోషల్ వెల్ఫేర్ డీడీ (ఎఫ్‌ఏసీ)గా జిల్లా కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయనకు సంక్షేమ శాఖలపై ఎలాంటి అవగాహన లేకపోవడం, కనీసం ఉద్యోగులతో తెలుసుకుని ముందుకెళ్తామనే ఆలోచన కూడా లేకపోవడం గమనార్హం. చిన్న దానికి, పెద్ద దానికి అనవసరంగా ఉద్యోగులపై చిందులే స్తుంటారని, అలా కాదు...ఇలా అని చెబితే అంతా నాకు తెలుసులే.. చెప్పింది చేయ్ అంటూ చిందులేస్తుంటారని ఆ రెండు శాఖల ఉద్యోగులు వాపోతున్నారు. తాజాగా జరిగిన వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీల కౌన్సిలింగ్‌లో ఆయన నిజస్వరూపం భయటకురావడంతో సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఉద్యోగులు షాక్ అయ్యారు. ఆయన ఆఫీసరా?

మిగతా 4 లో...

# రాష్ట్ర హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్‌పిలు



రాష్ట్ర హైకోర్టు జడ్జిని కలిసిన ఎస్‌పిలు

అనంతపురం కలెక్టరేట్, జూలై 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జి.రామకృష్ణప్రసాద్‌ను శనివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్‌పిలు పి.జగదీష్, వి.రత్న మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీలో వరల్డ్ రికార్డ్ సాధిస్తాం

- స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - ప్లాస్టిక్ రహిత బ్యాగ్‌ల కేంద్రం ప్రారంభం...ప్రజలకు అవగాహన



ప్లాస్టిక్ రహిత బ్యాగుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి




ప్లాస్టిక్ రహిత బ్యాగులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం కలెక్టరేట్, జూలై 19 ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారీలో త్వరలో వరల్డ్ రికార్డ్ సాధిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని పాతవూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్, మెప్మా సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టిడిపి నాయకులు పెద్దఎత్తున నగరంలో ర్యాలీ నిర్వహించారు. సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ఓల్డ్‌టౌన్‌లోని గాంధీ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. అక్కడ ప్లాస్టిక్ రహిత నగరం కోసం తాము పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ వద్ద మెప్మాతో పాటు డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత బ్యాగుల కేంద్రాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. అనంతరం డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే 95 శాతం ప్లాస్టిక్ కవర్లను నిషేధించామన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. త్వరలోనే ఈ ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీని పెద్దఎత్తున చేపడతామని ఇది ఒక వరల్డ్ రికార్డుగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని ఇంకా ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమీషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పోరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మాజీ కార్పోరేటర్లు బల్లా పల్లవి, రంగాచారి, పావురాల శేఖర్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్‌కుమార్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు సుంకన్న, కుళ్లాయప్ప, కంటాదేవి, రూపనగుడి రవి రాయల్, సుభాస్‌చంద్రబోస్, ఆటో హబ్ దాదు, ముస్తాక్, శ్రీనివాస్‌గౌడ్, మెప్మా సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం: జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్



ధర్మవరంలోని కాలేజ్ సర్కిల్లో అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్



పారిశుద్యకార్మికులను సన్మానిస్తున్నకలెక్టర్

ధర్మవరం, జూలై 19 (ప్రభాతవార్త)

సత్యసాయి జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టీఎస్చేతన్ పిలుపు నిచ్చారు. శనివారం ధర్మవరంలో స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్రకార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన పై నిర్వహించిన భారీ ర్యాలీని కలెక్టర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ... మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్లినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగులను వాడాలన్నారు. తోపుడుబండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు తదితర వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు క్లాత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు.ప్లాస్టిక్ నిర్మూలన, జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగం పై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. అధికారులు, స్వచ్ఛందసంస్థ సేవాసంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు మునుపు స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలోభాగంగా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన భారీ ర్యాలీని ప్రారంభించి అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని విద్యార్థులు, అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం స్వచ్ఛత కార్మికులు పుల్లన్న, కాటమయ్యలను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తహసీల్దార్ సురేశ్, వీఆర్వో రవిశేఖర్రెడ్డి, మున్సిపాలిటీ టీపీఓ విజయభాస్కర్రెడ్డి, టీపీఎస్ అలివేళమ్మ, ఆర్ ఐలు రవి, శివ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పార్కును సందర్శించినకలెక్టర్: స్థానిక గాంధీనగర్ రైల్వేస్టేషన్ రోడ్డులో మున్సిపల్, బట్టర్ఫ్లై పార్కులను కలెక్టర్ పరిశీలించారు. పార్కుల అభివృద్ధికి పలు సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇచ్చే విధంగా తీర్చిదిద్దాలన్నారు.

# దీపిక ఆధ్వర్యంలో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ




హాజరైన దీపికా వేణు రెడ్డి

**హిందూపురం జులై 19 ప్రభాతవార్త**

హిందూపురం రూరల్ మండలానికి సంబంధించి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అంటేనే మోసం, రీ కాలింగ్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పెద్దఎత్తున నిర్వహించారు. ఈసందర్భంగా దీపి కమాట్లాడు తూ ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబును మించిన ఘనుడు ఎవరు లేరని, ఎన్నికలలో సూపర్6పథకాలు అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న.. ఇచ్చినహామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇవన్నీ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తమీద ఉందని, రాష్ట్రంలో ఆటవికపాలన కొనసాగుతోందని మహిళల కు రక్షణ కరువైందని శాంతి భద్రతలను పూర్తిగా విస్మరించారని వ్యవస్థను అడ్డుపెట్టుకొని వైసిపి నాయకులను, కార్యకర్తల్ని వేధించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, మండల కన్వీనర్ సంతేబిదనూరు రాము, జడ్పిటిసి నాగభూషణం, ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, రామాంజి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మనేసముద్రం దిలీప్, తిప్పేరుద్రయ్య, గిరీష్ కుమార్, సర్పంచులు భాగ్యమ్మ, సందేబిదనూరు లలితమ్మ, బెవనహళ్లి ఆనంద్, బీరేపల్లి శ్రీనివాసరెడ్డి, దేవరాజు, కొటిపి ఆదేప్ప, అశ్వర్థ రెడ్డి, నంజప్ప నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవితారెడ్డి, ఎంపిటిసిలు ధనుంజయ రెడ్డి, యాకాశప్ప, జగన్నాథ్ రెడ్డి, కృష్ణవేణి, గుడ్డంపల్లి కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోహన్, మాజీ ఎంపిటిసి మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు చాంద్ భాష, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ప్రాకారోత్సవం



**హిందూపురం జులై 19 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలసిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథి నవీన్ తదితరులు ప్రకార ఉత్సవంలో పాల్గొని స్వామివారి పల్లకి మోసారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

# సీనియర్ నాయకునికి పరామర్శ

**హిందూపురం జులై 19 ప్రభాతవార్త**



వివరాలు తెలుసుకుంటున్న కె.వి.ఆర్

మండల వైసిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి ని నియోజకవర్గ సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి శనివారం పరామర్శించారు. కిరికెర పంచాయతీ బనవన్నపల్లి గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి యోగక్షేమాలు ఆరా తీశారు. కొద్దిరోజుల కిందట స్వల్ప ప్రమాదానికి గురి కాగా విషయం తెలుసుకొని వేణుతోపాటు ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, పరమేష్ రెడ్డి, తదితరులు పరామర్శించారు.

# టిడిపి నేత ధర్మ తేజను సన్మానించిన చాపిరి సింగిల్ విండో పాలకవర్గం

**కళ్యాణదుర్గం జూలై 19 ప్రభాతవార్త :**



టిడిపి నేత ధర్మ తేజను సన్మానిస్తున్న చాపిరి సింగల్ విండ్లో పాలకవర్గం

కళ్యాణదుర్గం మండలం చాపిరి సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ టిడిపి రూరల్ నేత ధర్మతేజకు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షార్ట్ ఫిలిం నూతన పాలకవర్గ అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, అనుబోలు శ్రీరాములు, కొత్తూరు నాగన్నలతో కలిసి దృశ్యాలువులతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మల్లీపల్లి నారాయణ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తామని రైతులకు సంబంధించిన పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో కృషి చేస్తామని పేర్కొన్నారు.

# గుండిగానపల్లిలో రహదారిని తనిఖీ నిర్వహించిన తహసీల్దార్ సుమతి



రహదారిని పరిశీలిస్తున్న తహసిల్దార్

**బ్రహ్మ సముద్రం జులై 19 ప్రభాతవార్త**

మండల పరిధి లోని గుండిగాన పల్లి గ్రామము నందు ఎస్ సి కాలనీ యందు వర్షపునీరు పోకుండా రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇంటి వారు దురాక్రమన చేసిందన్నదనవర్షం నీరు బయటికి పోక దుర్గంధం వెదజల్లుతుండగా గత గురువారం స్థానిక శాసన సభ్యులు అమి లి నేని సురేంద్ర బాబు ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులు ఎమ్మెల్యే గారిని ఎమ్మెల్యే గారిని ఎమ్మెల్యే గారిని స్వయాన సదరు స్థలానికి తీసుకెళ్లి చూపించడం జరిగింది. ఈవిషయాన్ని బ్రాహ్మ సముద్రము తహశీల్దార్ సుమతి కి. ఎమ్మెల్యే తెలియజేస్తూ తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.స్పందించిన తహశీల్దార్ సంఘట స్థలానికిఈ రోజువెళ్లి రోడ్డుకు ఇరువైపుల అన్యాక్రాంతం చేసి మావారికి తెలియచేస్తూ మూడు రోజుల లో బండలు తొల గించాలని లేనిఎడలా జె సి బీతో తొలగించడం జరుగుతుంది ఆదేశాలు జారీ చేశారు ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సుమతి. అర్ ఐ నాగిరెడ్డి అంజి.వియర్ ఓ. ప్రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శికురుగోడు . రాష్ట్ర కురుభ సంఘం డైరెక్టర్ నీలా స్వామి.పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 19 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణం 14 వ వార్డు శంకరప్ప తోట వీదికి చెందిన కోలాట్ల నాగరాజుకు కుటుంబానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది 82 వేల రూపాయల చెక్కును ప్రజా వేదికలు ఎమ్మెల్యే సురేంద్రబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**హిందూపురం టౌన్ జులై 19 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం హిందూపురం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి నుంచి ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ ని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నిషేధించాలని ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ బిందెలు లాంటివి ఉపయోగించకూడదని దీనివల్ల ప్రజలు అనారోగ్యం అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, టిడిపి నాయకుడు దుర్గా నవీన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కడుపునొప్పి తాలలేక వివాహిత ఆత్మహత్య

**బ్రహ్మసముద్రం జూలై 19 ప్రభాతవార్త**



మృతి చెందిన వివాహిత ఫైల్ ఫోటో

మండలంలోని కోనాపురం గ్రామస్థురాలు అయిన కురువ జ్యోతి వయస్సు 38 సంవత్సరాలు, భర్త వన్నూరు స్వామి అను ఆమెకు గత ఆరు సంవత్సరాల నుండి కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రులు యందు డాక్టర్ల వద్ద చూపించిన కడుపునొప్పి నయం కానందున తన భర్త సంపాదించిన డబ్బులు తన అన్నియు తన చికిత్స కోసం ఖర్చు అవుతున్నాయని తనకు ఉన్న ముగ్గురు ఆడపిల్లలను ఏ విధంగా పోషించాలని మదనపడుతూ శనివారం మధ్యాహ్నము తన ఇంటిలో ఇనుప గరండాకు ఉన్న ఇనుప కొక్కికి చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయింది విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేంద్ర కుమార్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణ్ దుర్గం తరలించినట్టు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా ముప్పూరి దేవరాజ్ నియామకం

**కళ్యాణదుర్గం, జూలై 19 ప్రభాతవార్త :**



బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్

కళ్యాణదుర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ముప్పూరి దేవరాజ్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఒక ప్రకటన లో తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో కన్వీనర్ గా పనిచేయటమే కాకుండా ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన సందర్భం ఉంది. ఈ నేపథ్యంలో దేవరాజ్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా తనపై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కు పార్టీ ముఖ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం బిజెపి నాయకులు చక్కా సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, చక్రవర్తి,నరసింహులు యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 19, ప్రభాతవార్త**



ప్లాస్టిక్ కు నిషేధించాలని అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ హర్షలత ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థుల చేత అధ్యాపకులు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ఆవరణంలో ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ వాడటం వలన అనేక అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కావున ప్లాస్టిక్ ఉపయోగం మంచిది కాదని ప్రజలను చైతన్య పరచాలని ఆమె కోరారు. కళాశాల పరిసర ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శేషయ్య, ఎన్ ఎస్ అధికారులు శ్రీధర్ ,రవిశంకర్, ఎకో క్లబ్ కన్వీనర్ శశికిరణ్, అధ్యాపకులు శోకత్ అలీ, రాధాకృష్ణ, గురుమోహన్ ,కలిముల్లా చక్రవర్తి, రుక్మిణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిర్మూలించకపోతే పర్యావరణ పరిరక్షణకు ముప్పు



లేపాక్షిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 19 ప్రభాతవార్త**

నేటి ఆధునిక సమాజంలో ప్లాస్టిక్ ఓ ఫ్యాషన్ అయిపోయిందని, ప్లాస్టిక్‌ను నిర్మూలించకపోతే పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతుందని ఎంపిడిఓ నరసింహమూర్తి, ఎంఇఓ నాగరాజులు పేర్కొన్నారు. శనివారం ఇఓఆర్‌డి నాగరాజు ఆధ్వర్యంలో లేపాక్షిలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనపై స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వ్యర్థాలపై కలిగే నష్టాలను వివరించారు. అనంతరం బస్టాండులో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. దీనికి తోడు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనపై వుందన్నారు. పచ్చదనం పెంపొందిస్తే పర్యావరణం మనల్ని చల్లగా చూస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి బాలయ్య సాయం రూ.2.50 లక్షలు

**హిందూపురం జులై 19 ప్రభాతవార్త**



విద్యార్థికి నగదు అందిస్తున్న శ్రీనివాసరావు

ఇంజనీరింగ్ విద్యార్థి ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఔదార్యం చూపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్న సమయంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావుతో విద్యార్థి నితిన్ తన సమస్యను విన్నవించారు. శ్రీనివాసరావు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా చేస్తామని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సమస్యను బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సొంత నిధులు రూ. 2,50,000 చెక్కును శ్రీనివాసరావు చేతుల మీదుగా శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, విశ్వనాథరెడ్డి, చంద్రమోహన్, మంజునాథ్, నాగరాజు పాల్గొన్నారు.

# పంచాయతీల పురోగతితోనే అభివృద్ధి సాధ్యం

**-యానివల్ యాక్షన్ ప్లాన్ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి సమత**

**గోరంట్ల, జులై 19 ప్రభాతవార్త**




సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ

గ్రామ పంచాయతీల పురోగతితోనే ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుతాయని అందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి సమత పేర్కొన్నారు. పంచాయతీ పురోగతి సూచిక 2.0, ఆర్‌జిఎస్‌ఎ యానివర్ యాక్షన్ ప్లాన్ 2025-26 శిక్షణ తరగతుల కార్యక్రమాలు శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రమీల మూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి డిపిఒసమత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమెతోపాటు ఎంపిడిఒనరేంద్రకుమార్, తహశీల్దార్ మారుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని శాఖల మండలస్థాయి అధికారులతోపాటు ఇంజనీరింగ్అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు,డిజిటల్ అసిస్టెంట్లు తదితరులతో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ సమత మాట్లాడుతూ పంచాయతీ పురోగతికి సంబంధించిన 20 అంశాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 25 మంది లబ్దిదారులకు రూ.11.58 లక్షలు సీఎంఆర్ఎఫ్ సాయం

**-చెక్కులు పంపిణీ చేసిన టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు**

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త**



సీఎంఆర్ఎఫ్ సాయం అందుకున్న లబ్దిదారులతో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మంజూరైన ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 25 మంది లబ్దిదారులకు 11,58,176 రూపాయల చెక్కులను టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపుకార్యాలయంలో శనివారంజరిగిన కార్యక్రమంలో ఆయన ఉరవకొండ పట్టణానికి చెందిన గొల్ల అంపే నాగరాజుకు 73,992 రూపాయలు, హరిహర శ్రీనివాసశర్మకు 58,500 రూపాయలు, చేజాల నాగేంద్రప్పకు 27,100 రూపాయలు, సాదు పురుషోత్తంకు 30,724 రూపాయలు, రెహన్‌కు 20,000 రూపాయలు, తగ్గుపర్తి గౌరమ్మకు 41,457 రూపాయలు, బండి సుహాసినికు 65,000 రూపాయలు, జి.ఆదెన్నకు 25,800 రూపాయలు, రాకెట్లకు చెందిన బోయ సరోజమ్మకు 46,942 రూపాయలు, లత్తవరం తండాకు చెందిన వి.సాలమ్మకు 20,000 రూపాయలు, పెద్దముష్టూరుకు చెందిన ముమ్మల సుజాతకు 1,72,927 రూపాయలు, చిన్నకౌకుంట్లకు చెందిన పెంకలపాడు రమేష్‌కు 25,000 రూపాయలు, మూలగిరిపల్లికు చెందిన నెట్టెం రామలక్ష్మమ్మకు 67,729 రూపాయలు చెక్కులను అందజేశారు. వజ్రకరూరు మండలం గడేహోతూరు గ్రామానికి చెందిన ఎన్.నాగరాజుకు 31,278 రూపాయలు, ఆదే గ్రామానికి చెందిన ఎం.రామాంజినేయులుకు 30,584 రూపాయలు, ప్యాపిలి తండాకు చెందిన మూడ్ మంగమ్మకు 25,000 రూపాయలు, ఎన్ఎన్‌పీ తండాకు చెందిన రమావత్ సావిత్రికు 23,920 రూపాయలు, వెంకటాంపల్లి చిన్నతండాకు చెందిన ఎం.రాముడునాయక్‌కు 25,000 రూపాయలు, జరుట్ల రాంపురం గ్రామానికి చెందిన సయ్యద్ హుసేన్‌బీకు 41,048 రూపాయలు, గంజికుంట గ్రామానికి చెందిన చాకలి జయలక్ష్మికు 25,541 రూపాయలు, చాబాల గ్రామానికి చెందిన గొల్ల గౌరికు 67,038 రూపాయలు, కొత్తకోట గ్రామానికి చెందిన వై.అంజినప్పకు 21,084 రూపాయలు, వెంకటాంపల్లి గ్రామానికి చెందిన అంచుర వెంకటలక్ష్మికు 25,655 రూపాయలు, తట్రకల్లుకు చెందిన కొత్త కురుబ శేఖర్‌కు 51,673 రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ మీకు కష్టం వచ్చినపుడు మీ కుటుంబాలకు పెద్దకొడుకులుగా ఉంటామన్న మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఆర్థిక భారం ఎదుర్కొంటున్న వారికి కొంత ఉపశమనం కల్పించాలన్న ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ సాయం అందజేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...!

**ధర్మవరం రూరల్ జులై 19 ప్రభాతవార్త**



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో సాయి మనోహర్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పోతుకుంట జిల్లా పరిషత్ పాఠశాల యందు ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో ఉపాధ్యాయులు నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ ని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నిషేధించాలని ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ బిందెలు లాంటివి ఉపయోగించకూడదని దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి మనోహర్ తోపాటు డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ చౌదరి ఉపాధ్యాయులు గ్రామ తెదేపా నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం మంత్రి సవితమ్మ



మొక్కలు నాటుతున్న మంత్రి సవితమ్మ,ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**మొదటి పేజీ తరువాయి...** రాయలసీమ ప్రాంతానికి రూ.3857 కోట్ల తో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా తయారు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇన్ఫోసిస్ సంస్థ సహకారంతో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రెడ్స్ సంస్థ ప్రతినిధి భానుజ గారిని అలాగే సేస్ ట్రీ ప్రతినిధులు మనోహర్ అనురాగ్ లను ఎమ్మెల్యే అభినందించారు. నియోజకవర్గం లో ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. రైతులు పండ్లతోటల పెంపకం ద్వార ఆదాయ మార్గంలో పయనించవచ్చునని పేర్కొన్నారు. రైతులు చిరుధాన్యాలను పండించి మంచి పౌష్టికాహారాన్ని ప్రజలకు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి హరితాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ సాగుచేసిన పంటలకు ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు .పుట్టపర్తి నియోజకవర్గానికి కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు.2014 నుంచి 2019 వరకు మరియు 2019 నుంచి 2024 వరకు చేసిన అభివృద్ధి పనులకు త్వరలో బిల్లులు చెల్లిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్స్ ప్రతినిధులు భానుజా ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులు అనురాగ్ , మనోహర్,టీడీపీ నాయకులు రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, సామకోటి ఆదినారాయణ, అగ్రికల్చర్ ఏడి లక్ష్మానాయక్ , బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి , తంబాలపల్లి ఎన్నికల ఇంచార్జ్ వల్లపు సోమశేఖర్ ,మండల టిడిపి కన్వీనర్ మైలే శివశంకర్ , సర్పంచ్ భారతి, టిడిపి నాయకులు కేశవరెడ్డి ,గడ్డం రమణారెడ్డి , ఎల్ఐసి నర్సింహులు, సలాం ఖాన్, బుట్టి నాగభూషణం , అబ్బాస్ ఖాన్ , మంజునాథ్ రెడ్డి ,గన్ రెడ్డి , శివారెడ్డి, మణి ,సుధాకర్ రెడ్డి ,కేశవ రెడ్డి ,వెంకట రమణ, రామచంద్ర ,టీడీపీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన శిఖరాగ్ర సమావేశం గొప్ప ఆలోచనలకు వేదికైంది..!!

**-సమావేశంలో భాగమైనందుకు గర్వంగా ఉంది**

**-ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్**



ఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న సమితి సభ్యులు

**గుంతకల్లు, జూలై 19 ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక యువజన శిఖరాగ్ర సమావేశం గొప్ప ఆలోచనలకు వేదికైందని ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ అన్నారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆ నలుగురు సేవాసమితి సభ్యులు మంజుల వెంకటేష్, చక్రపాణి, మొండ్ల కేశవ, రవీంద్ర, పురుషోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ శనివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే దార్శనికతకు అద్దం పట్టేలా సమావేశం జరిగిందన్నారు. ప్రధానంగా మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని వక్తలు పేర్కొనడం జరిగిందన్నారు. పెడదోవ పడుతున్న యువతకు ఉపాధి కల్పించి వారిని ఉన్నత లక్ష్యాల వైపు వెళ్లేలా ప్రోత్సహించడానికి అర్థవంతమైన చర్చ జరగడం అభినందనీయమన్నారు. ఇలాంటి సమావేశాల్లో పాల్గొనే అవకాశం రావడం గర్వంగా వుందన్నారు. సమావేశంలో యువజన క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి మనసుక్ మాండవీయ, భారత సామాజిక న్యాయం, సాధికార మంత్రి వీరేంద్రకుమార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# హోం మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ



పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఎస్పీ

**గుడిబండ జులై 19 ప్రభాతవార్త**

మండలంలో ఈ నెల 21 తేదీ సోమవారం హోం మంత్రి పర్యటన నేపథ్యంలో డిఎస్పీ నర్సింగప్ప మండల కేంద్రంలో పర్యటించి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి,సిఐ లు రాజ్ కుమార్,నగేష్ బాబు, ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప లతో కలిసి హోం మంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, ప్రధానకార్యదర్శి శ్రీనాథ్ మూర్తి,లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, ఎంపిటిసి వనజాశిధర్, లాయర్ శివకుమార్, మద్దనకుంటప్ప, ప్రకాష్, క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం

- ప్లాస్టిక్ వాడకం ద్వార ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువ
- గుంతకల్లు డిడిఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ తేజోష్ణ




పారిశుద్ధ్య కార్మికులకు క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**పామిడి, జులై 19 ప్రభాతవార్త**

పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాలను గడుపుతారని గుంతకల్లు డిడిఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. ప్లాస్టిక్ బ్యాగ్ వద్దు.. క్లాత్, జ్యూట్ బాగ్ ముద్దు.. అంటూ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది శనివారం పట్టణంలో ర్యాలీ చేపట్టి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభను నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రతను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించటమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ప్లాస్టిక్ వాడకం ద్వార ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువ అని మానవాలి మను గడకు ప్రశ్నార్థకంగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించటం జరిగిందని తెలిపారు. పరిశుభ్రతను పెంపొందించటానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతోందంటూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా భావించి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన గుంతకల్లు డిడిఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ తేజోష్ణ పారిశుద్ధ్య కార్మికులకు రబ్బర్ గ్లౌజులు,క్లాత్‌బ్యాగ్స్,చెత్త సేకరణకు టబ్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, ఏపిఓ ఆధినారాయణమ్మ, కూటమి పార్టీల నాయకులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్‌రెడ్డి

**అనంతపురం సిటీ, జులై 19 ప్రభాతవార్త**



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్‌రెడ్డిని రెండోమారు నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి జిల్లా కమిటీని శనివారం విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించడం పట్ల జిల్లా అధ్యక్షునితోపాటు పార్టీ సీనియర్ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశ్వారు. 2012లో సాధారణ కార్యకర్తగా బిజెపిలో ప్రస్థానాన్ని ప్రారంభించి గత 13 ఏళ్లుగా అనేక పదవులను పార్టీలో అశోక్‌రెడ్డి చేపడుతున్నారు. అనంతపురం నగర యువ మోర్చ అధ్యక్షులుగా సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్‌గా, ఉమ్మడి జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శిగా భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షునిగా బిజెపి ప్రధాన కార్యదర్శిగా తన సేవలను పార్టీకి అందించారు. ఎటువంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేనప్పటికీ దేశం కోసం భారతీయ జనతా పార్టీలో చేరి అంచెలంచెలుగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎదగడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

## పిఆర్ఐ విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ ప్రాంగణంలో

# స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



పిఆర్ఐ కార్యాలయాన్ని సిద్ధం చేస్తున్న ఉద్యోగులు

**అనంతపురం సిటీ, జులై 19 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ప్రాంగణంలోని పిఆర్ఐ విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సబ్ డివిజన్ ఉప కార్యనిర్వహక ఇంజినీర్ లోకన్న ఆధ్వర్యంలో సిబ్బంది కార్యాలయ ప్రాంగణాలను శుభ్రం చేశారు. తాను విధులు నిర్వర్తించే ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో కార్యాలయ సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఇంజినీర్లు భాస్కర్, పద్మావతి, సీనియర్ అసిస్టెంట్లు మురళీ కృష్ణ, చంద్రమౌళి, జూనియర్ అసిస్టెంట్ షేక్ రఫిక్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

**అనంతపురం కలెక్టరేట్, జులై 19 ప్రభాతవార్త**



దుకాణంలో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

చట్ట వ్యతిరేక కార్య కలాపాలు, నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు శనివారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వ హించారు. ఈనేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాల్లో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్, శక్తి యాప్, డయల్ 100, సిసి కెమెరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించి తేదీలు ప్రకటించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త**

విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తికావస్తున్న డిగ్రీ అడ్మిషన్స్‌రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రారంభించకపోవడం డిగ్రీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దౌర్భాగ్యం అని, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెలగిరి అంబేద్కర్ సర్కిల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్య పట్ల ప్రభుత్వ కళాశాలలో పట్ల తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దానికి ప్రత్యేక నిదర్శనం రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి అయిపోయింది ఇప్పటివరకు డిగ్రీ చదవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులకు డిగ్రీ ప్రవేశాలు కల్పించకపోవడమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు నాగభూషణ్, విజయ్, సోమశేఖర్, సాయికుమార్, విజయ్, వీరు, జైవర్ధన్ పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటి ఆమోదం

**అనంతపురం, జులై 19 ప్రభాతవార్త**

నగరంలో వివిధ ప్రాంతాల్లో రోడ్లు, మురికి కాలువలు, ఇతరత్రా మౌళిక వసతుల కల్పనకు స్టాండింగ్ కమిటి సమావేశం ఆమోద ముద్ర వేసింది. శనివారం స్థానిక మేయర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కమిటి సమావేశానికి స్టాండింగ్ కమిటి ఛైర్మన్, నగర మేయర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అజెండాలో రూపొందించిన అంశాలకు కమిటి సభ్యులు ఆమోద ముద్ర వేశారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటి సభ్యులు రహంతుల్లా, నరసింహులు, వినూత,నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటి కమిషనర్ డాక్టర్ పావని, ఎస్.ఈ. రాజశేఖర్, ఈ.ఈలు షాకీరు, నరసింహులు, ఇన్‌ఛార్జ్ ఏసిపి సురేష్, కార్యాలయ కార్యదర్శి రంగస్వామి, రెవిన్యూ అధికారులు లక్ష్మిదేవి, విజయకుమారిలతో పాటు వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అర్ధనగ్న నిరసన

- సమ్మెను ఉధృతం చేస్తాం, ప్రభుత్వాన్ని ప్రజల ముందర, నగ్నంగా నిలుపుతాం : సిఐటియు నేతలు



ఆకులు కట్టుకుని అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

**అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు తలపెట్టిన సమ్మె ఏడవ రోజు కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా అనంతపురం మున్సిపల్ కార్మికులు స్థానిక నగరపాలక సంస్థ నుండి, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మల్లికార్జున, సంజీవ రాయుడు, నగర అధ్యక్ష కార్యదర్శులు మురళి, ఓబుళపతి, కోశాధికారి పోతులయ్య, సుబ్బిరెడ్డి, పెన్నా, కిరణ్, ఆంజనేయులు, వీరందరూ అర్ధనగ్నంగా ఆకులు కట్టుకొని టవర్ క్లాక్ చుట్టూ, తిరిగి నగరపాలకసంస్థ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్, జిల్లా కోశాధికారి గోపాల్, నగర అధ్యక్షులు వెంకటనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె పట్ల మొండిగా వ్యవహరిస్తోందని, మున్సిపల్ కార్మి కుల వేతనాలు పెంచి, సమస్యలు పరిష్కరించి, సమ్మె విరమింప చేయాలని, ప్రజల సేవలకు, అసౌకర్యానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అణుగుణంగా వేతనాలు పెంచాలని, పారి శుద్ధ కార్మికులకు ఇస్తున్న వేతనం, జీవో 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం, గ్రాడ్యుటీ చెల్లించాలని, 62 సంవత్సరాలుగా సర్వీస్‌ను పెంచాలని, ఎక్స్ గ్రేషియా ఏడు లక్షలకు, అంత్య క్రియలకు 20000 చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే మా డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ హెల్త్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి, తిరుమలేశు లక్ష్మినరసమ్మ, బండారి స్వామి, బత్తల ఆది, పెన్న, నాగేంద్ర, గంగిరెడ్డి, శివన్న, మున్సిపల్ యూనియన్ ఇంజనీరింగ్, పారిశుద్యం నగర అధ్యక్ష కార్యదర్శులు టి.గోపాల్, ఓబులపతి, తిరుమలేసు, మురళి పాల్గొన్నారు.

# ఆర్డీటి కోసం పోస్ట్ కార్డు ఉద్యమం




పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్న దృశ్యం

**కూడేరు, జులై 19 ప్రభాతవార్త**

వాణి స్కూల్, శ్రీ సంగమేశ్వర స్కూల్, కరుట్లపల్లి జడ్పీ హైస్కూల్‌లలో విద్యార్థినీ విద్యార్థుల చేత 273పోస్ట్ కార్డులు, మన దేశ హోం మంత్రివర్యులు అమిత్ షాకి ఆర్డిటి పరిరక్షణ జేఏసీ సమితి సభ్యులు రాయించి పంపించారు. శనివారం ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో జిల్లా మొత్తం ఒక లక్ష పోస్ట్ కార్డులను వ్రాయాలనే తలపుతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను రాయించుటలో భాగంగా 273 పోస్ట్ కార్డులను ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏను పునరుద్దించండి అనే నినాదంతో రిక్వెస్ట్ లెటర్ మన దేశ హోం మంత్రివర్యులు శ్రీ అమిత్ షాకి లెటర్ రూపకంగా విజ్ఞప్తులు చేస్తు వ్రాయించినట్లు తెలిపారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్దరించి పేద ప్రజలను కాపాడ వలసినదిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరుట్లపల్లి రమణ, నారాయణపురం ముత్యాలు, అక్కమ్మ కళ్యాణి, ఎస్విఎఫ్ సిబ్బంది పద్మావతి, లలిత, సీబీటి ఇప్పేరు సుబ్బరాయుడు, జయపురం, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

- ఎంపిడిఓ భాస్కర్




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

**శింగనమల, జులై 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డి, తహశీల్దారు శేషారెడ్డి, ఎంపిడిఓ భాస్కర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలు అవగాహన పెంచుకుని రోజూ ఇంటి దగ్గర నుంచి చెత్త సేకరణతోపాటు దానిని ఎస్‌డబ్ల్యూసి షెడ్డుకు తీసుకొచ్చి చేసే ప్రాసెసింగ్‌పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రాబోయే రోజుల్లో స్వచ్ఛ మండలంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ప్రజలు కూడా ఇంటా బయట, కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ వాడటం తగ్గించుకోవాలని, ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు. గ్రామంలో నిల్వ ఉన్న నీరు చోట అధికారులు చర్యలు తీసుకుని సైడ్ కాలువలు నిర్మించాలన్నారు. నాగలగుడ్డం తాండా గ్రామం, కేంద్ర ప్రభుత్వం థర్టీ అభ అభియాన్‌కు ఎంపికైనందున అన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు వేగంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, ఐసిడిఎస్ సిడిపిఓ చల్లాలలిత, టిడిపి నాయకులు గోరంట్ల మారుతినాయుడు, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి, దాసరి గంగాధర్, అనిల్‌కుమార్, చిన్న ఆంజినేయులు, బోయ సత్యనారాయణ, పరుశురామ్, చెన్నయ్య, రాజు, చిన్న జలాలపురం సుధాకర్, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కృష్ణదేవరాయ జయంతిని అధికారికంగా నిర్వహించండి

- పురపాలక శాఖ మంత్రి నారాయణ కు విన్నవించిన బలిజ సంఘం నాయకులు



మంత్రి నారాయణకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం వైద్యం జూలై 19 ప్రభాతవార్త**

శ్రీకృష్ణదేవరాయ జయంతిని ప్రభుత్వం అధికారం పూర్వకంగా ప్రకటించి నిర్వహించాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ ను, అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ లకు అనంతపురం రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లా పర్యటనకు వచ్చేసిన మంత్రిని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంఘం అధ్యక్షుడు మున్నా నగర్ శంకరయ్య ఆధ్వర్యంలో కలసి సన్మానించిన అనంతరం వారు మాట్లాడుతూ బలిజ కార్పొరేషన్ ద్వారా కల్యాణ మండపం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాములరాయి వెంకటేశ్వర్లు, బళ్లారి వెంకటరాముడు, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, యువజన అధ్యక్షులు రమేష్, గౌరవ సలహాదారులు సురేష్, ఉపాధ్యక్షులు రామకృష్ణ నాగభూషణం లింగమయ్య స్వామి , సహాయ కార్యదర్శి చలపతి, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, ముత్యాలు, మధుసూదన్, రామాంజనేయులు, రంగనాయకులు నాగరాజు వీరన్న పాండురంగ పాల్గొన్నారు.

# రుక్మిణి కల్యాణ పోస్టర్ ఆవిష్కరణ

**అనంతపురం వైద్యం జూలై 19 ప్రభాతవార్త**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన అనంతపురంలోని హౌసింగ్ బోర్డు లో ఉన్న భక్త ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం లోని మండపంలో నిర్వహించబోయే రుక్మిణి కళ్యాణోత్సవ పోస్టర్లను ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త ప్రణవానంద దాస్ స్వామి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిజి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యువతీ యువకులు చదువు, ఉద్యోగం తో పాటు జీవితం లో స్థిర పడాలనే ఆలోచనతో వివా హాలను వాయిదా వేయడం వలన వయసు పై పడి వివాహాలు జరగడం కష్టతరం అవుతుందని ముఖ్యంగా తల్లి తండ్రులు ఎంతో ఒత్తిడికి గురువతున్నారని అటువంటి వారి కొరకు ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని స్వామిజి అన్నారు. ఆ సక్తి కలవారు 8712345520,9666756921 నెంబరుకు సంప్రదించాలని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు సాయికుమార్ తెలిపారు ఈ కార్యకమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడంలో ప్రజలందరూ బాధ్యత వహించాలి




ప్లాస్టిక్ వాడడాన్ని నిర్మూలిద్దామని ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూలై 19 ప్రభాతవార్త:**

పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్లాస్టిక్ లేని సమాజ నిర్మాణంలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా ప్రతినెల 3 వ శనివారం గ్రామంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కురుకుంట గ్రామంలో విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్మికులతో కలిసి ప్లాస్టిక్ నిర్మూలనపై ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడనాన్ని నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి కూడా ప్రమాదంగా మారిందని, ప్రజల అనారోగ్యానికి కారణం అవుతోందని, చివరకు ప్లాస్టిక్ తిన్న పశు సంపద కూడా తరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి ప్రమాధికారిగా మారిన ప్లాస్టిక్ నిర్మూలించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థు లు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం అనర్థదాయకం




ప్లాస్టిక్ వినియోగం వద్దు అంటూ నినాదాలు చేస్తున్న విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త**

ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ వ్యర్థలతో నిండిపోయి ఉందని దానితో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని స్థానిక యస్వీ డిగ్రీ ,పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.ప్రసాద్ తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా వచ్చే అనర్థాలను నిర్మూలించేందుకు అవగాహన ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఇందులో ముఖ్యంగా విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణానికి, జంతువులకు, వ్యవసా యానికి ఎటువంటి ముప్పు వాటిల్లుతుందో అవగాహన కల్పించారు. ప్రతి షాపు వద్ద డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకొని, చెత్తను రోడ్ల వెంబడి, మురుగు కాలువలలో పడి వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణాన్ని కాలుష్యం బారి నుంచి కాపాడాలంటే ప్లాస్టిక్ కవర్లు, సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఈ విధంగా ప్రతి ఇంటికి విద్యార్థులు వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్, ఎన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి జి.ఆనంద్ బాబు, వాలంటీర్లు గౌతమి, తరుణి, కృతిక, మల్లేశ్వరి, ఫర్హాత్, నవిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# 39వ డివిజన్ నాయకులు అందరికీ ఆదర్శంగా నిలిచారు

- 6 మంది బూత్ ఇన్‌ఛార్జ్‌లకు సన్మానం



బూత్ ఇన్‌చార్జ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్, జులై 19 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేసిన నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్మానం చేశారు. 39వ డివిజన్ ఇన్‌చార్జ్ చేపల హరి అధ్వర్యంలో 6వ బూత్‌లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం 100 శాతం పూర్తయింది. ఇందులో 93వ పోలింగ్ బూత్ ఇన్‌చార్జ్ సాయినికిత్, జునైద్, 94 ఇన్‌చార్జ్ భూషణ, 95 ఇన్‌చార్జ్ ఉమా, 96 ఇన్‌చార్జ్ జమీర్, 97 ఇన్‌చార్జ్ గుణశేఖర్, 98 ఇన్‌చార్జ్ బోయ శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌చార్జ్ కరీంబాషా, డివిజన్ నాయకులు వడ్డే సోము, వినాయక్‌రామ్‌లు కీలకంగా పని చేశారు. శనివారం సుపరిపాలన పురోగతి పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వంద శాతం పూర్తి చేసిన నాయకులను అర్బన్ టిడిపి కార్యాలయానికి పిలిపించి చేపల హరి ఆధ్వర్యంలో శారిని శాలువాలతో సన్మానం చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన బూత్‌ల్లో వంద శాతం పూర్తి చేయాలన్నారు. మరో 10రోజులు మాత్రమే గడువు వున్న నేపథ్యంలో పార్టీ నాయకులంతా ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకుడు దాడి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేదిద్దాం-ఆరోగ్యాలను కాపాడుకుందాం

- ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్ నిర్మూలిద్దాం.



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జులై 19 ప్రభాతవార్త**

ప్లాస్టిక్‌ను మన జీవితాల నుంచి నిషేధించి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్‌ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామని ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, సర్పంచ్ ఉదయ శంకర్, కార్యదర్శి శ్రీధర్ రావు పేర్కొన్నారు. శనివారం అనంత రూరల్ గ్రామ పంచాయతీ లో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ నియం త్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్యాలు మన ధరిచేరకుండా ఉంటాయని, అందుకోసం బాధ్యత కలిగిన పౌరులుగా సమాజం నుంచి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించి మన వంతుగా సమాజం కోసం పాటుపడదామన్నారు. అనంతరం పంచాయతీ కార్మి కులను శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,ప్రజలు,విద్యార్థులు,పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

- సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి.




ప్లాస్టిక్ వాడలన్నీ నిషేధమని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్ జులై 19 ప్రభాతవార్త**

ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసి ఉప్పరపల్లిని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దా మని గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమం శనివారం ఉప్పరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి ప్రజలు కూడా ఇంటా, బయట, కార్యాలయాల్లో, అన్నిచోట్ల పరి శుభ్రతని పాటించాలన్నారు. ఈ కార్యక్రమం కింద సందేశం స్ఫూర్తిదాయకంగా ఉండాలని, గ్రామం, ఇళ్లు, బడి, వీధులు బాగునప్పుడే, గ్రామం, మండలం బాగుంటుందన్నారు. ఎక్కడ ప్లాస్టిక్ బాటిల్స్ వాడరాదని, ప్లాస్టిక్ వాడకండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, పంచా యతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# న్రేడు నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త**

ఈనెల 20న జిల్లా కేంద్రంలోని రవి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న దూదేకుల ఫంక్షన్ హాల్ (చమన్ ఫంక్షన్ హాల్)లో ఉదయం 10 గంటలకు

అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సి.మస్తాన్, ప్రధాన కార్యదర్శి షేక్షావలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంకు జిల్లాలో గల దూదేకుల ఉద్యోగులు అందరూ తప్పకుండా హాజరై నూతన కమిటీ ఎంపికలో పాలుపంచుకోవాలని కోరారు.

**CHANGE OF NAME**

I, REHANA BANU PATHAN (OLD NAME) W/O PATAN JAVEED KHAN H.NO. 20-1044, LONIKOTA DHARMAVARAM-515671 SRI SATHYA SAI DISTRICT (AP) CHANGING MY NAME FROM REHANA BANU PATHAN (OLD NAME) TO REHENA BANU PATAN (NEW NAME). HENCE FORTH I AM BEING CALLED AS REHENA BANU PATAN FOR ALL PURPOSES.

**CHANGE OF NAME**

I, YATHAM MAHALAKSHMI (OLD NAME) W/O MARRIMEKALA NAGESH H.NO:2-7, MAIN ROAD, GUTTUR VILLAGE, PENUKONDA MANDAL, SRI SATHYA SAI DISTRICT, PIN CODE: 515164. CHANGING MY NAME FROM YATHAM MAHALAKSHMI TO MARRIMEKALA MAHALAKSHMI (NEW NAME), HENCEFORTH I AM BEING CALLED AS MARRIMEKALA MAHALAKSHMI.

**CHANGE OF NAME**

I, PATHAN JAVEED KHAN (OLD NAME) S/O PATHAN MAHAMMAD KHAN H.NO. 20-1044, LONIKOTA DHARMAVARAM-515671 SRI SATHYA SAI DISTRICT (A P) CHANGING MY NAME ME FROM PATHAN JAVEED KHAN (OLD NAME) TO PATAN JAVEED KHAN (NEW NAME) HENCE FORTH I I AM BEING CALLED AS PATAN JAVEED KHAN FOR ALL PURPOSES.

**GUNTAKAL MUNICIPALITY**
**e procurement Short Tender Notice**

| S. No | e -Tender Notice No | No of works | Estimate Cost in Lakhs |
|---|---|---|---|
| 1 | 05/2025-26/General Funds/E3 dated : 19.07.2025 | 01 | Rs. 8.00 |

Further details can been seen at e-procurement market place i.e., *www.tender.apeprocurement.gov.in*

Sd/- Commissioner, Guntakal Municipality.

04ATP13_04ATP13.qxd 19-07-2025 PM 10:47 Page 1



# ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగ్‌లు ముద్దు మంత్రి సవిత




స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవిత

**పెనుకొండ జులై 19 ప్రభాతవార్త**

ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగ్ లు ముద్దు అంటూ ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణం కాపాడుదాం అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవిత అన్నారు శనివారం పట్టణంలో విద్యార్థులు నాయకులు తో కలిసి చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచంద్ర ర్యాలీలో ఆమె పాల్గొని ప్రసంగించారు పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. బజారులో వస్తువులు కొన్నసమయంలో ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించడం ప్రతి ఒక్కరికి అలవాటుగా మారడం విచారకరమన్నారు. వాటిని వాడి పారవేయడంవల్ల పర్యావరణం కలుషితమయ్యే ప్రమాదముందని శాస్త్రవేత్తలు హెచ్చరించారన్నారు. ప్రతిఒక్కరు విరివిగా మొక్కలునాటి పచ్చదనం పెంపొందేలా చూడాలనికోరారు. ప్లాస్టిక్ కవర్, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలని, పేపర్ సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడాలని స్థానిక వ్యాపారులకు, ప్రజలకు అవగాహన పొందాలన్నారు కార్యక్రమంలో ఆర్డీవో ఆనందకుమార్, తహసీల్దార్ కేస్వాతి, మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్ కూటమినాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ని పూర్తిగా నిర్మూలిద్దాం ప్లాస్టిక్ రహిత రాయదుర్గాన్ని చూద్దాం

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూలై 19 ప్రభాతవార్త**

ప్రజల ఆరోగ్యాన్ని కాటేస్తున్న ప్లాస్టిక్‌ను రూపుమాపాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం పట్టణంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్లాస్టిక్ వినియోగం ద్వారా సమాజానికి అధిక శాతం కీడు కలుగుతొందని ఆందోళన వ్యక్తపరిచారు. ముఖ్యంగా ఒక్క సారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పర్యావరణానికి నష్టదాయకమన్నారు. వాడిపడేసిన వస్తువులు భూమిలో చాలా యేళ్ళ పాటు కరగకుండా నెలను విషతుల్యంగా మార్చుతున్నాయన్నారు. కాలుష్యకారకమైన ఇలాంటివస్తువుల వినియోగం ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నాయన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా కాగితంతో తయారైన బ్యాగ్‌లు ఇతరత్ర వస్తువులు వినియోగించాలని సూచించారు. డ్వాక్రా మహిళా సంఘాల ఆద్వర్యంలో పట్టణంలో రెండు కాగిత తయారీ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియచేశారు. కాగితం వస్తువులు త్వరగా భూమిలో నశించిపోతాయి కాబట్టి భవిష్యత్తు లో వీటిని ఉపయోగిస్తూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన ఆందోళన పై ఇప్పటికే ఆశాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం త్వరగా వారి సమస్యలపై నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. రాయదుర్గం పట్టణంలో మూడు రోజులకు తాగునీటి సరఫరా చేయటానికి వీలుగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, ప్రశాంతి, బుల్లారి జ్యోతి, పోరాళ్ల పురుషోత్తం,గాజుల వెంకటేశులు, సంపత్ కుమారి,వేణు, కొండాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నిర్లక్ష్యంతో మునిసిపాలిటీలో ఏడు కోట్ల పనులకు అడ్డంకులు

**- ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 2.30 కోట్లతో సీసీ రోడ్లు డ్రైనేజిలు వేయిస్తాం.**

**- ఎస్సీ కాలనీలో తాగునీటి పథకం ప్రారంభం - అడుగడుగునా ఆకట్టుకున్న అమిలినేని సురేంద్రబాబు పర్యటన**





విద్యార్థిని ఉన్నత చదువు సమస్యలను చర్చిస్తున్న దృశ్యం, అనారోగ్య మహిళకు ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, జూలై 19 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం పట్టణంలో శనివారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం అడుగడుగునా ఆకట్టుకుంటూ సాగింది. ఉదయం స్థానిక అన్న క్యాంటీన్లో అల్పాహారం ఆరగించి గరీబ్ నగర్ లో తొలి అడుగు పాదయాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా గరీబ్నగర్లో మహిళలు మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సొంత ఇల్లు లేని వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. అనంతరం ఉన్నత చదువులకు ఇబ్బంది పడుతున్న ఒకవిద్యార్థిని సమస్యని విని ఆమెను ఉన్నతవిద్య అభ్యసించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఎస్సీకాలనీలో తాగునీటిపథకాన్ని ప్రారంభించి మంచినీటి సమస్యలు తీర్చారు. ఇలా ఇంటింటి నీ సందర్శించడమే కాకుండా ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తూ కాలనీలో సిమెంటు రోడ్లు డ్రైనేజీలు నిర్మించాల్సిన ఆవశ్యకతను ప్రజల నుండి తెలుసుకొని తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో సబ్ ప్లాన్ పథకం కింద రూ. 2.50 కోట్లతో సిసి రోడ్లు డ్రైనేజీలు, నిర్మిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఈ పార్టీకి ఓటు వేశారని అంశాన్ని పక్కనపెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఆరాతీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అనారోగ్యాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం ఇలాంటి సంక్షేమపథకాలు అందుతున్న తీరు ఆయన ప్రజలను నేరుగా కలుసుకొని ఆరా తీశారు. సంక్షేమపథకాలను అందుకున్న ప్రజలు ఎంతో ఆనందంగా ప్రభుత్వం పనితీరు పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదని, మంజూరైన నిధులను కూడా ఉపయోగించుకోలేదని విమర్శించారు. అయినా కళ్యాణదుర్గం సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తామని ప్రజలందరూ ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, ఆయా వార్డుల సచివాలయ ఉద్యోగులు, వార్డ్ ఇంచార్జ్ టిడిపి నాయకులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుజ్జి, పట్టణ కన్వీనర్ శర్మాస్వలి, షామీర్, షాదీ ఖానా అభివృద్ధి కమిటీ చైర్మన్ రెహామాన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమం చేద్దాం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి పిలుపు



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో**

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమం చేద్దా మని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సిపిఎంపార్టీ జిల్లా కార్యాలయంలో విస్తృతసమావేశం ఎం.బాలరంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి, వి.రాంభూపాల్ హాజరయ్యారు. ఈసందర్భంగా కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీవిద్యుత్ స్మార్ట్‌మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గతవైసిపిప్రభుత్వం స్మార్ట్మీటర్లకు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడింది. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని మీకు గుర్తు చేసారు. ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన మీరు, ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగించడం రాష్ట్ర ప్రజలను నమ్మకద్రోహం చేసింది. విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో మీరు హామీ ఇచ్చారు. కానీ, సంవత్సరంలో రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపింది. మొత్తం సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు చేస్తున్నారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్మటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల17వేల వరకు దశలవారీగా వినియోగదారులమైన మాపైనే మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లులు ఆన్‌లైన్‌లో పంపడంవల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని మనవి చేస్తున్నామన్నారు. అందుకే అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం కోరుతున్నామన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. మా ఇంటికి స్మార్ట్ మీటర్ బిగించడాన్ని ప్రజలు వ్యతిరేకస్తున్నారన్నారు. పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్ట్‌మీటర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దుచేసి బిల్లులుతగ్గించాలని విద్యుత్ వినియోగదారులను సిపిఎం పార్టీ చైతన్యం చేస్తోందన్నారు. వివిధ ప్రజా సంఘాల ఐక్యవేదికల ద్వారా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.సావిత్రి ఎస్.నాగేంద్ర కుమార్, ఎం.బాలరంగయ్య వి.రామిరెడ్డి, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ముత్తుజా, టి.రామాంజనేయులు, వి. నిర్మల, ఎం.నాగమణి, సాకే నాగరాజు, మారుతి ప్రసాద్, కే.భాస్కర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ రౌడీలకు, గూండాలకు, కబ్జాకోరులకు తావులేదు

## -పెద్దకొడుకులా చంద్రబాబు ఆదుకుంటున్నారు-ఎమ్మెల్యే



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్ జూలై 19 ప్రభాతవార్త**

గత ఐదేళ్లలో రౌడీల రాజ్యం, కబ్జాలతో పాలన సాగితే ఇప్పుడు రాష్ట్రం ప్రశాంతంగా వుందని ప్రజలు చెబుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం 22వ డివిజన్ బుడ్డప్ప నగర్‌లో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల స్పందనను కూడా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పాఠశాల ప్రారంభం రోజే డబ్బులు జమ అయిందన్నారు. దీనిపట్ల మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు. పింఛన్లు తీసుకునే వృద్ధులు తమకు పెద్దకొడుకులా చంద్రబాబు ఆదుకుంటున్నారని చెబుతున్నారన్నారు. అనంతపురం డంపింగ్‌యార్డ్‌లో చెత్తతరలించే ప్రక్రియనిన్ననే మొదలైందన్నారు. మొత్తం లక్షా70వేల టన్నులచెత్తను అక్టోబర్2నాటికి క్లియర్ చేస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గతంలో ఎప్పుడు లేని విధంగా అనంతపురం నగరాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్‌నాయకులు పుల్లన్న, జైబున్నీ, ఆనంద్, దస్తగిరి, లింగమయ్య, మల్లికార్జున, అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటిరమేష్, టిఎన్‌టియుసి రాష్ట్రఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, బిసిసెల్ రాష్ట్రఅధికారప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్‌అహ్మద్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, మాజీ కార్పోరేటర్ బల్లా పల్లవి, పావురాల శేఖర్, టిఎన్‌టియుసి నగర అధ్యక్షుడు పూల బాష, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మనిరవి, టిడిపి నాయకులు నెట్టెంబాలకృష్ణ, చౌడయ్య, కట్టుబడిబాబాజీ, ఈడీగ నాగభూషణం, దాడి మల్లికార్జున, సికిందర్, డిష్ ప్రకాష్, ముస్తాక్, దాదా ఖలందర్, రూపనగుడి రవి రాయల్, సుంకన్న, గంగవరం అంజి, సంగా పవన్, శ్రీనివాస్‌గౌడ్, జయరాంనాయక్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టండి

**ఎంపిని కలిసి కోరిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయ ఈఓ కె. వాణి**



ప్లాన్ వివరాలను ఎంపికి వివరిస్తున్న దృశ్యం

**అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దర్శనార్థం దేవస్థానం విచ్చేయు భక్తులకు సకల వసతి సౌకర్యములు కల్పించుటకు నూతనంగా చేపట్టిన మాస్టర్ ప్లాన్‌ను ఎంపి అంబికా లక్ష్మినారాయణకు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఎంపి నిధులు ద్వారా ఆలయములో పలు అభివృద్ధి పనులు చేపట్ట వలసినదిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మినారాయణని ఆలయ ఈఓ కె. వాణి నేరుగా కలసి కోరారు. ఇందుకు ఎంపి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడంలో ప్రజలందరూ బాధ్యత వహించాలి

**పర్యావరణానికి, అనారోగ్యానికి కారణం ప్లాస్టిక్ వినియోగం**

**కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**




స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, జూలై 19 ప్రభాతవార్త:**

పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్లాస్టిక్ లేని సమాజ నిర్మాణంలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, ఆర్ డి ఓ వసంత బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర.. స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి కూడా ప్రమాదంగా మారిందని, ప్రజల అనారోగ్యానికి కారణం అవుతోందని, చివరకు ప్లాస్టిక్ తిన్న పశు సంపద కూడా తరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి ప్రమాధికారిగా మారిన ప్లాస్టిక్ను నిర్మూలించాలని ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో కూడా నాలుగున్నర ఎకరాల డంపింగ్ యార్డులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయని, వాటిని శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకున్నామని, అయితే వ్యర్థాలను సుదూర ప్రాంతాలలోని కర్మాగారాలకు తరలించేందుకు అధిక ఖర్చును భరించాల్సి వస్తోందని, అయినా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సచివాలయ అధికారులతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపద సృష్టికర్త చంద్రబాబు

**సుపరిపాలన తొలి అడుగులో కార్యక్రమంలో రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



కరపత్రాలు పంపిణీ చేస్తూ అభివృద్ధి పనులను వివరిస్తున్న మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**నల్లమాడ జూలై 19 ప్రభాతవార్త,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంపద సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఅని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం నల్ల మాడలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రమంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి నల్లమాడ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లమాడలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రజలనుఉద్దేశించి మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో రూ.3857 కోట్లతో హంద్రీ నీవా కాలువద్వారా కృష్ణాజలాలను ఈప్రాంతానికి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రిచంద్రబాబు అపరభగీరథ ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి గా జగన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు సాగునీరు త్రాగునీరు అందించకుండా కేవలం వైసిపిపార్టీ రంగులువేసారుతప్ప ఈ ప్రజానీకానికి కానీ ఈరాష్ట్రానికి ఉపయోగపడే పనులు చేయలేదన్నారు. మోటార్లకు మీటర్లు జగన్ ప్రభుత్వం తీసుకొస్తే దాన్ని రద్దు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వ్యవసాయంలో డ్రోన్లు వంటి ఆధునిక టెక్నాలజీని తీసుకొచ్చి ఏఐ టెక్నాలజీ వినియోగం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించుకునే విధంగా రైతులకు ఆదాయం చేకూర్చే విధానాలను ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతిఏటా పెట్టుబడిసాయంకిందఇచ్చే రూ.20వేల రూపాయల్లో తొలి విడుతగా రైతుల ఖాతాలో ..7,000 జమా చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.యువ గళం పాదయాత్రలో విద్యార్థులుపడుతున్న కష్టాలను స్వయంగాచూసి చలించిన మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుఆలోచనతో రాష్ట్రంలోని అన్నిప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఎమ్మెల్యే పల్లెసింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రజలకు సుపరిపాలన అందుతొందని అన్నారు. దేశంలోనే పేదలకు ప్రతి నెల రూ 4వేలు అత్యధిక పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒకటే అన్నారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో పేదలకు నెలల 1500 పెన్షన్ ఇస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి రూ. 15000 తల్లి ఖాతాలో ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా ప్రత్యేక మూడు గ్యాస్‌సిలిండర్లు మహిళలకుఉచితంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల కూటమి పాలనలో పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులకు ,రెండు రిజర్వాయర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈప్రాంతాన్ని మరోకోస్తాంధ్రగా మారుస్తామన్నారు. మాజీమంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో స్వర్ణాంధ్ర పాలన సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల రాష్ట్రంగా మార్చిన మహానుభావుడు వైసీపీ అధినేత జగన్ రెడ్డి అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ ప్రజలకు కోలుకోలేని దెబ్బ తగిలిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పుడిప్పుడే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధివైపు నడుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆదినారాయణ, కన్వీనర్ మైలే శంకర, సహకార సంఘం అధ్యక్షులు రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, సలాం, రామచంద్ర, బుట్టి నాగభూషణం నాయుడు, ఉత్తమ్ రెడ్డి, రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మంజునాథరెడ్డి, వంగర కుంట చంద్రశేఖర్ రెడ్డి, అరవింద్, ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, డీలర్లు మైలే శంకర, మహేష్, నాగరాజు, వెంకట్రాంరెడ్డి, శివారెడ్డి, నరసింహులు నాయకులు కార్యకర్తలు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేము చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుంది...

**కనీసం మీరు చెప్పుకోవడానికి రాప్తాడు నియోజకవర్గంలో ఏం చేశారు...**

**చిన్నంపల్లి పంచాయతీ పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**



మహిళా లకు సూపరి పాలన తొలి అడుగు కరపత్రాలు అందజేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, జులై 19 ప్రభాతవార్త :**

మేము అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి, బీ.సీ. కాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ తో కలిసి ఆమె పాల్గొన్నారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు, ఆదోని కృష్ణమ్మకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఏడాదికాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి సంక్షేమ పథకాలు వస్తున్నాయి.. అందక పోతే కారణాలేంటి వంటి అంశాలను తెలుసుకుంటూ వారు ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలుపై అన్ని చోట్ల మంచి స్పందన కనిపించింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా కాలనీలో వాటర్ ట్యాంక్ వేస్టేజ్ మీరు రోడ్లమీదకుచేరి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఏడాది కాలంలో ఒక్క చిన్నంపల్లి గ్రామంలో 2.60లక్షలతో రెండు గోకులం షెడ్లు, 4.49లక్షలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. 202మందికి కోటి 13లక్షలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 174మందికి 22లక్షలు తల్లికి వందనం అందజేసినట్టు చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయలు రుణాలు, సబ్సిడీతో వేరుసెనగ, ఉచితంగా కందులు అందజేశామన్నారు. అనంతపురం రూరల్ మండలంలో 14కోట్లతో రోడ్ల నిర్మాణాలు, కస్తురిబా పాటశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్ట్స్ క్రాఫ్ట్ గదుల నిర్మాణం, 64మందికి 64లక్షల రూపాయల సీఎం సహాయనిధి, మహిళా సంఘాలకు 65.26 కోట్ల రుణాలు అందించినట్టు చెప్పారు. నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తుందని, గత ఐదేళ్లలో వైసిపి నాయకులు చెప్పుకోవడానికైనా ఏమైనా చేశారా అంటూ నిలదీశారు. రానున్న నాలుగేళ్లలో పరిశ్రమలు తీసుకొచ్చి రూరల్ మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణ, సర్పంచ్ శివశంకర్, మాజీ సర్పంచ్ కొండయ్య, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పాముురాయి రఘు, మార్కెట్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, మాజీ మండల కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రేపు జాయిన్ కానున్న నూతన డీటీడబ్ల్యూవో...!

**మొదటిపేజి తరువాయి....** లేక ప్రైవేట్ వ్యక్తినా? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతే కాకుండా తాజాగా అధికారికంగా జరిగిన ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సమావేశంలో కూడా సంబంధంలేని విషయాలపై వార్డెన్లను అడగటాన్ని చూస్తే ఆయనకు సంక్షేమ శాఖలపై అసలు అవగాహనే లేదు అన్నది అందరికి స్పష్టంగా అర్థం అయి ఉంది. ఆయన్ను పంచాయతీ రాజ్ శాఖకు సరెండర్ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ భార్గవి గత నెల 16న ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆయన రిలీవ్ అవ్వడానికి ఇష్టంలేక కొత్త డీటీడబ్ల్యూవో వచ్చిన తర్వాత రిలీవ్ అవుతాను అనే సాకుతో గత 35 రోజులుగా అలాగే కొనసాగుతున్నారు. ఈ విషయంపై వార్త దినపత్రికలో ఈనెల 15న గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఆదేశాలు బేఖాతర్...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. ఇందుకు డైరెక్టర్ స్పందించి నూతన డీటీడబ్ల్యూవో శ్రీనివాసరావు డీటీడబ్ల్యూవోగా జాయిన్ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా నూతన డీటీడబ్ల్యూవో శనివారం అనంతగిరిలో రిలీవ్ అయ్యారు. సోమవారం డీటీడబ్ల్యూవోగా జాయిన్ కానున్నారు. అదే రోజు ప్రస్తుత డీటీడబ్ల్యూవో కూడా రిలీవ్ అయ్యి రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యాలయంలో రిపోర్టు చేసుకోనున్నారు. ఈ విషయం తెలుసుకున్న సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయాల ఉద్యోగులు, వార్డెన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ డీడీ ఎవరు? :**

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ (ఎఫ్ఏసీ)గా డీటీడబ్ల్యూవో వి.రామాంజినేయులు కొనసాగుతున్నారు. ఆయన్ను ప్రభుత్వం మాతృశాఖకు సెరెండర్ చేసింది. సోమవారం నూతన డీటీడబ్ల్యూవోగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించనున్నారు. అదే ఆయన రిలీవ్ అవుతున్నారు. నూతనంగా వచ్చిన డీటీడబ్ల్యూవో కూడా ఏటీడబ్ల్యూవోనే. ఆయన కూడా డివిజన్ ఆఫీసరే. అలాంటి పరిస్థితుల్లో డీడీగా ఆయనకే అప్పగిస్తారా? లేక సోషల్ వేల్ఫేర్‌లోనే అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తూ త్వరలో డీఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి పొందుతున్న దామోదర్‌రెడ్డికి అప్పగిస్తారా? అన్నది తెలియాల్సి వుంది. నూతన డీటీడబ్ల్యూవోనూ డివిజన్ ఆఫీసరే, ఏఎస్‌డబ్ల్యూవోగా కూడా డివిజన్ ఆఫీసరే. వీరిద్దర్ని కాకుండా వేరే శాఖ జిల్లా అధికారికి ఏమైనా డీడీ బాధ్యతలు అప్పగిస్తారా? అన్నది జిల్లా కలెక్టర్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి వుంది. ఏది ఏమి అన్నది వేచి చూడాల్సిందే.